## అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

**తాండూరు, మార్చి 12, ప్రభాతవార్త:** అనుమానాస్పద స్థితిలో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన తాండూరులోని ఐసీఎల్ కర్మాగారంలో వెలుగులోకి వచ్చింది. కుటుంబసభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలు.. జినుగుర్తికి చెందిన లక్ష్మణ్ తాండూరులోని ఎన్‌టిఆర్‌నగర్‌లో ఇళ్లు నిర్మించుకొని భార్యాపిల్లలతో జీవనం సాగిస్తున్నాడు. గత కొన్ని ఏళ్లుగా మల్కాపూర్ సమీపంలోని ఐసీఎల్ కర్మాగారంలోని ఆసుపత్రిలో అటెండర్‌గా పనిచేస్తున్నాడు. శనివారం రాత్రి లక్ష్మణ్ విధులు ముగించుకొని కర్మాగారంలో తనకు కేటాయించిన గదిలో నిద్రించాడు. ఆదివారం ఉదయం మెడికల్ ఆఫీసర్ లక్ష్మణ్‌కు ఫోన్ చేయగా స్పందించలేదు. దీంతో లక్ష్మణ్ నిద్రించిన గదికి వెళ్లి పిలిచినా పలకలేదు. గదికి గొల్లెం ఉండటంతో అనుమానంతో వెంటనే కరణ్‌కోట్ పోలీసులకు సమాచారం అందించారు. ఎస్ఐ సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. లక్ష్మణ్ అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం తాండూరులోని ప్రభుత్వ జిల్లా ఆసుపత్రికి తరలించారు. లక్ష్మణ్ గుండెపోటుతో మృతి చెందాడా.. లేక ఫిట్స్ వచ్చి మృతి చెందాడా అని పోలీసులు అనుమానం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మధుసూధన్‌రెడ్డి తెలిపారు.




## కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను కలిసి మురళీకృష్ణగౌడ్

**తాండూరు, మార్చి 12, ప్రభాతవార్త :** వికారాబాద్ జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను మర్యాదపూర్వకంగా కలిశారు. సిఐఎస్ఎఫ్ రైసింగ్ పరేడ్‌లో కార్యక్రమంలో భాగంగా కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా శనివారం రాత్రి హైదరాబాద్ చేరుకున్నారు.



హకీంపేట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, పార్టీ పార్లమెంటరీ బోర్డ్ సభ్యులు కె.లక్ష్మణ్, రాష్ట్ర ఇంచార్జ్ తరుణ్‌చుగ్, రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ తదితరులతో కలిసి స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా మాజీ గ్రంథాల సంస్థ చైర్మన్ మురళీకృష్ణగౌడ్ కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షాను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

# మోసపోతే.. గోస తప్పదు

**- మోడీ, కేసీఆర్‌లు మాటల మాంత్రికులు**

**- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డ మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్**



ప్రజలకు కాంగ్రెస్ చేపట్టిన అభివృద్ధి పనులను వివరిస్తున్న మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్

**వికారాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికల్లో ప్రజలు మోసపోవద్దని, మోసపోతే గోస తప్పదని మాజీ మంత్రి గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ఆదివారం వికారాబాద్ మున్సిపల్ పరిధి లోని కొత్రెపల్లిలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో హాథ్ సే..హాథ్ జోడో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్ ముఖ్యతిథిగా హాజరయ్యారు. మొదటగా కాలనీలోని ప్రతి ఇంటికి వెళ్ళి కాంగ్రెస్ పార్టీ గతంలో చేసిన అభివృద్ధి పనులను, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, రాహుల్ గాంధీ వరంగల్ సభలో చేసిన రైతు డిక్లరేషన్‌ను ప్రజలకు అర్థమ య్యేరీతిలో వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ, 2014 ఎన్నికల సమయంలో నల్లధనాన్ని వెలికి తీసి ప్రతి వ్యక్తి ఖాతాలో రూ.15 లక్షలు వేస్తానని మోడీ హామీ ఇచ్చారని, ఇప్పటి వరకు 15 రూపాయలు సైతం వేయలేదని విమర్శించారు. ఇదేతీరుగా..బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వంద అబద్దాలతో కూడిన హామీలు ఇచ్చి సీఎం కుర్చీలో కుర్చొన్నాక కేవలం మూడు హామీలు మాత్రమే నెరవేర్చారని ఆరోపించారు. మాట నిలబెట్టుకోకపోతే తల నరుక్కుంటానని కేసీఆర్ నాడు వ్యాఖ్యలు చేశారని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చనందుకు ఎన్నిసార్లు తల నరుక్కోవాలో ప్రజలే చెప్పాలన్నారు. నీళ్ళు, నిధులు, నియామకాల కోసం తెచ్చుకున్న తెలంగాణ ప్రజల ఆశలు అడియాశలయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతాన్ని సస్యశ్యాలం చేసేందుకు చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టును తీసుకువస్తే.. బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాక చేవెళ్ల ప్రాణహిత ప్రాజెక్టును రద్దు చేసి కాళేశ్వరానికి నిధులు మళ్ళించారని ఆరోపించారు. నియామకాల విషయానికి వస్తే..ఎన్నికలు సమీపిస్తే నోటిఫికేషన్‌లు వేసి..వాళ్లే కోర్టులో పిటిషన్‌లు వేయించి నిరుద్యోగులతో చెలగాటం ఆడుతున్నాడని విమర్శించారు. 5 లక్షల కోట్ల అప్పు చేసి, వచ్చిన ఆదాయంతో వడ్డీ కడుతున్నారని, ప్రతి వ్యక్తి తలపై 1.20 లక్షల అప్పు మోపిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందని ఆరోపించారు. కవిత లిక్కర్ స్కాంలో ఇరుక్కుందని అత్యవసర కేబినేట్ సమావేశం కేసీఆర్ నిర్వహించారని, గడిచిన 8 ఏండ్లలో 9 వేల మంది రైతులు ఆత్మహత్య చేసుకుంటే అత్యవసర సమావేశం ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో వికారాబాద్ నియోజకవర్గంలో రెండు టెక్స్‌టైల్ పార్కులు మంజూరు చేయించడం జరిగిందని, స్థానిక ఎమ్మెల్యేకు దమ్ము..ధైర్యం ఉంటే వెంటనే నిధులు విడుదల చేసి టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆ టెక్స్‌టైల్ పార్కులు వస్తే సుమారు 2 వేల మంది మహిళాలకు ఉపాధి లభిస్తుందని పేర్కొన్నారు. వికారాబాద్ రైల్వే బ్రిడ్జీ పనులకు నిధులు వచ్చాయంటూ..షాలువాలు..దండలు వేసుకుని సన్మానాలు చేయించుకున్నారని ఇప్పటి వరకు పనులు కార్యరూపం దాల్చలేదని విమర్శించారు. ఇలాంటి దగాకోరు ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు. రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ విజదుందుభి మోగేలా విలువైన ఓటును కాంగ్రెస్ పార్టీకి వేయాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్ మురళి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్యనారాయణ, కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి రత్నారెడ్డి, యువజన కాంగ్రెస్ నాయకులు వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్ ముదిరాజ్, సోషల్ మీడియా ఇంచార్జి చామల రఘుపతిరెడ్డి, నాయకులు ఎర్రవల్లి జాఫర్ పాల్గొన్నారు.



పోలింగ్ సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో పాల్గొని సమీక్షించిన జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్, జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్ఓ లింగ్యానాయక్

## నేడు జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు

**పోలింగ్ కేంద్రాలకు చేరుకున్న ఎన్నికల సామాగ్రి, అధికారులు**

**14 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల నిర్వాహణ**

**అన్ని ఏర్పాట్లు పూర్తి : కలెక్టర్ అమోయ్‌కుమార్**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 12, ప్రభాతవార్త :** జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం జరుగుతున్నందున జిల్లా అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ఆదివారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి తరలింపునకు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పర్యటించి డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని, ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించారు. హైదరాబాద్,రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నాయి. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా వ్యాప్తంగ 14పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినందున ఎన్నికల ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్, మైక్రోఅబ్జర్వర్లు ఓపిఓ, ఎన్నికల సిబ్బందికి వారికి అవసరమైన బ్యాలెట్ బాక్సులు, బ్యాలెట్ పత్రాలతో పాటు సిరా వంటి ఇతరత్ర ఎన్నికల సామాగ్రిని అధికారులకు, సిబ్బందికి అందజేసి వారికి ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి పోలీస్ బందోబస్తుతో ఎన్నికల విధుల నిర్వహణకు తరలివెళ్లారు. జిల్లాలో 14పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. కీసర డివిజన్‌లో 8, మల్కాజ్‌గిరి డివిజన్‌లో 6 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎన్నికలు జరుగనున్నాయి. జిల్లాలో జరుగుతున్న టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో 6,596మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. ఎన్నికలు సజావుగ జరగటానికి వెబ్‌కాస్టింగ్ ద్వారా ఎప్పటికపుడు ఎన్నికల ప్రక్రియను పరిశీలించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. ఎన్నికలు ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్సులను నగరంలోని సరూర్‌నగర్ స్టేడియంకు తరలించి భధ్రపర్చటం జరుగుతుందన్నారు. జిల్లా అదనపు కలెక్టర్ నర్సింహ్మారెడ్డి, డిఆర్ఓ లింగ్యానాయక్, కలెక్టరేట్ ఎఓ వెంకటేశ్వర్లు, సంబందిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొననున్నారు.



జిల్లాలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సామాగ్రిని తీసుకవెళ్తున్న అధికారులు,సిబ్బంది

## నేడు ప్రజావాణి రద్దు : కలెక్టర్

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మార్చి 12, ప్రభాతవార్త**

మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. హైదరాబాద్,రంగారెడ్డి, మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లాల టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలు సోమవారం జరుగుతున్నందున జిల్లా కలెక్టరేట్‌లో ప్రజావాణిని నిర్వహించటం లేదన్నారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గమనించాలని, జిల్లా ప్రజలు కలెక్టరేట్‌కు విచ్చేసి ఇబ్బందులు పడవద్దని జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ కోరారు.

### నేడు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగే చోట్ల పాఠశాలలకు సెలవు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి. మార్చి 12, ప్రభాతవార్త**

మేడ్చల్ జిల్లాలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలు జరుగుతున్నందున పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసిన పాఠశాలలకు సోమవారం సెలవు ప్రకటించినట్లు మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు పోలింగ్ కేంద్రాల పరిధిలోని పాఠశాలలకు 13న సోమవారం సెలవు ఇస్తున్నట్లు కలెక్టర్ ప్రకటించారు. జిల్లాలో 14పోలింగ్ కేంద్రాలు ఈ విషయాన్ని ఆదివారం ఒక ప్రకటనలో కలెక్టర్ పేర్కొన్నారు.

## బాలాజీ ఎన్‌క్లేవ్‌లో మంత్రి మల్లారెడ్డి పర్యటన

### సమస్యలు పరిష్కరిస్తానని మంత్రి హామీ



బాలాజీ ఎన్‌క్లేవ్‌లో పర్యటిస్తున్న మంత్రి చామకూర మల్లారెడ్డి

**కీసర, మార్చి12,ప్రభాతవార్తః** దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డు బాలాజీ ఎన్‌క్లేవ్‌లో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు.ఆదివారం బాలాజీ ఎన్‌క్లేవ్‌లో ఉన్న నాలాను ఆయన పరిశీలించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం పడిన వర్షాలకు పల్లవి స్కూల్ ప్రక్కన ఉన్న బాలాజీ ఎన్‌క్లేవ్‌లో ఉన్న 68 ఇండ్ల ప్రజలు ఎంత ఇబ్బందులకు గురయ్యారో తనకు తెలుసన్నారు. రానున్న రోజుల్లో వర్షాల వలన, రాంకీ సంస్థ ద్వారా విడుదలయ్యే లిచిడ్ వాటర్ ద్వారా కాలనీకి ఎంతో ముప్పు ప్రమాదం పోల్చి ఉందని గమనించానన్నారు. అనంతరం కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్ కాలనీ సమస్యల గురించి మంత్రికి వివరిస్తూ మల్కారం చెరువు,డంపింగ్‌యార్డు నుంచి వచ్చే నీరు కాకుండా వర్షాలు బాగా పడితే కాలనీ మొత్తం మునిగి పోతుందని మంత్రికి వివరించారు.గత సంవత్సరం పడిన వర్షాలకు మొత్తం ఇండ్లు మునిగి పోయాయని,ప్రజల ప్రాణాలు తప్ప అక్కడ ఏమి మిగల్లేద న్నారు. అతి కష్టం మీద అప్పుడు ప్రజల ప్రాణాలు కాపాడుకోగలిగామని మంత్రికి తెలిపారు.13,14,15 కాలనీలకు 15 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు నుండి విడుదల చేయించి ప్రజల సమస్యలు తీర్చినట్లుగానే,4వ వార్డులో నెలకొన్న సమస్యను రాష్ట్ర ప్రభుత్వం తరపు నుండి సుమారు 3 కోట్లు విడుదల చేసి సమస్యను పరిష్కరించాలని మంత్రిని కోరారు.త్వరలోనే నిధు లు మంజూరు చేయించి కాలనీ ప్రజల సమస్యను పరిష్కరిస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సందర్బంగా కౌన్సిలర్ మంగళపురి వెంకటేష్ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, వైస్ చైర్మన్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి,పట్టణ అధ్యక్షులు కౌకుట్ల తిరుపతిరెడ్డి, యూత్‌మ అధ్యక్షులు మణికంఠ,4వ వార్డు అధ్యక్షులు బాకర్,మాజీ ఎంపిటిసి కొత్త శ్రీనివాస్‌గౌడ్,నాయకులు కొత్త భాస్కర్‌గౌడ్, సంపనబోలు హరిగౌడ్,సుజాత, నర్సింహ్మారెడ్డి,రవి రాజ్ రాథోడ్, నాగేష్‌గౌడ్, పాల్గొన్నారు.

## బహుజన సాహిత్య అకాడమీ ఆధ్వర్యంలో అవార్డుల ప్రదానం



ఆవార్డులను అందుకుంటున్న శ్రీనివాస్,రమేష్‌బాబు

**కొడంగల్, మార్చి 12ప్రభాతవార్త**

బహుజన సాహిత్య ఆకాడమీ(బీఎస్ఏ) జాతీయ కమిటీ అద్వర్యంలో 2023 సంవత్సరానికి గాను విద్యారత్న జాతీయ నేషనల్ ఆవార్డు-2023కు స్వేరో సర్కిల్ జిల్లా అధికార ప్రతినిధి ఎర్రన్‌పల్లి శ్రీనివాస్,అంబేద్కర్ జాతీయ ఆవార్డుకు కొడంగల్ నియోజకవర్గ అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు యూ.రమేష్‌బాబులు ఆవార్డులను అందుకున్నారు.ఆదివారం అంద్రప్రదేశ్ రాష్ట్రంలోని తిరుపతిలో జరిగిన బహుజన సాహిత్య ఆకాడమీ 6వ జాతీయ కాన్ఫరెన్స్ కార్యక్రమంలో బీఎస్ఏ అద్యక్షులు నల్ల రాధాకృష్ణ,మల్లేష్ గౌతంల చేతుల మీదుగా వారు ఆవార్డులను అందుకున్నారు.ఈ సందర్బంగా ఆవార్డు గ్రహితలు ఎర్రన్‌పల్లి శ్రీనివాస్,యూ.రమేష్‌బాబులు మాట్లాడుతు ఆవార్డును అందుకోవడం పటల హర్షంవ్యక్తం చేస్తు అక్షరం,ఆరోగ్యం,ఆర్ధికం అనే భావజాలంతో మరిన్ని స్వేరోస్ సర్కిల్స్(మినీ గ్రంథాలయాల ఏర్పాటుతో పాటు అంబేద్కర్ లాంటి మహనీయుల ఆలోచన విధానంను ముందుకు తీసుకెళ్ళి సరి ్కల్ ఏర్పాటు చేయడం మరింతగా బాధ్యత పెరిగిందన్నారు.

## మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలి

**పుట్టం పురుషోత్తం రావు పటేల్**

**కీసర,మార్చి12,ప్రభాతవార్తః** మున్నూరు కాపులు రాజకీయంగా ఎదగాలని రాష్ట్ర మున్నూరు కాపు మహిళా మాక్స్ సొసైటి ఉన్నత కార్యనిర్వహణ అధికారి సర్దార్ పుట్టం పురుషోత్తం రావు పటేల్ అన్నారు. ఆదివారం కీసరగుట్ట జిల్లా పరిషత్ గెస్ట్ హౌజ్‌లో ప్రాంగణంలో జరిగిన మహిళా మాక్స్ సొసైటీ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌ల సమావేశంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మున్నూరు కాపులు ఆర్ధికంగా,రాజకీయంగా,సామాజికంగా ఎదగాలన్నారు.అందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని కోరారు.సొసైటీ అధ్యక్షురాలు ఎట్టిగడ్డ అరుణ పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపులు ఆర్ధికంగా ఎదుగుదలకు ప్రణాళిక బద్దంగా కార్యక్రమాలు రూపొందించి చిన్న తరహ పరిశ్రమలకు రూపకల్పన చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్‌లు కల్లూరి కీర్తన హనుమంతరావు పటేల్,వేల్పుల మాధవి శ్రీనివాస్ పటేల్,చిందం ఇందిర మహేందర్ పటేల్,రాష్ట్ర కార్యదర్శి వేల్పుల శ్రీనివాస్ పటేల్,కొమురవెల్లి మున్నూరుకాపు నిత్యాన్నదాన సత్రం చైర్మన్ ఉప్పు రవీందర్ పటేల్,కీసర రామలింగేశ్వరస్వామి మున్నూరుకాపు సంఘం అధ్యక్షులు చిందం మహేందర్ పటేల్,కోశాధికారి పోతంశెట్టి వెంకటేశ్వర్లు పటేల్,కర్ర వెంకటేశ్వర్లు పటేల్,తోట నరేష్ పటేల్,మానవ హక్కుల పరిరక్షణ సమస్త అధ్యక్షులు ఆకుల సతీష్ పటేల్,ఉపాధ్యక్షులు పర్వతం సతీష్,జనరల్ మేనేజర్ కోట్ల వినోద్ పటేల్,రాష్ట్ర యువత కన్వీనర్ స్వామి వివేక్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర మున్నూరుకాపు మహిళా మాక్స్ సొసైటి ఉన్నత కార్యనిర్వహణ అధికారి పుట్టం పురుషోత్తం రావు

# ఘనంగా అభయాంజనేయ స్వామి విగ్రహ పున: ప్రతిష్ఠాపన



ధ్వజస్తంభం ప్రతిష్ఠలో పాల్గొన్న భక్తులు,తదితరులు



గ్రామ దేవతలకు బోనాలు సమర్పించేందుకు వెళుతున్న మహిళా భక్తులు, తదితరులు

**పూడూరు, మార్చి 12, ప్రభాతవార్త :** పూడూరు మండల పరిధిలోని మిట్టకంకల్ గ్రామంలో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ పున: ప్రతిష్ఠాపన కార్యక్రమాలు కన్నుల పండుగగా జరిగాయి. మూడు రోజులపాటు జరిగిన అభయాంజనేయ స్వామి విగ్రహ పున: ప్రతిష్ఠాపన కార్యక్రమాల్లో భాగంగా చివరిరోజు వేద పండితుల మంత్రోత్సరణల మధ్య అభయాంజనేయ స్వామి విగ్రహ, ధ్వజస్తంభం, బొడ్రాయి పున: ప్రతిష్ఠ,నవగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలతో పాటు స్థాపిత దేవతా పూజలు,హోమాలు,గర్త సంస్కారం,యంత్ర ప్రతిష్ఠ, దృక్‌బలిదిక్‌బలి, పూర్ణాహుతి,అలంకారం హారతి అవభృత్‌స్నానం, ఆశీర్వచనం,తీర్థ ప్రసాద వితరణ,ఋత్విక్ సన్మానంకార్యక్రమాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పరిగి ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందం,సర్పంచ్ మొగ్రి శ్యాంకుమార్,ఉప సర్పంచ్ భేరి రాంచెందర్‌లతో కలిసి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం గ్రామ దేవతలకు బోనాల కార్యక్రమం నిర్వహించగా,శివసత్తుల పూనకాలు, పోతురాజుల విన్యాసాలతో భక్తులను ఆలరింప జేశాయి.ఈ సందర్భంగా హాజరైన భక్తులకు చాకలి ఎల్లయ్య కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా,ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేశారు.రాత్రి సమయంలో కద్మూరు, మిట్టకంకల్, తదితర గ్రామాల భజన మండలీలు పాల్గొని రాకంచెర్ల శ్రీ వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు. దీంతో గ్రామం అంతా హనుమాన్ నామస్మరణతో మార్మోగింది. విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమాలకు సహకరించిన దాతలకు ఆలయ కమిటీ అద్వర్యంలో సన్మానిం చారు.జడ్పిటిసి మేఘమాల,మండల స.హచట్టం కన్వీనర్ దేవనోనిగూడెం వెంకటయ్య,మాజీ వైస్ ఎంపి పి మాణిక్యంగౌడ్, కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెంట య్య, మండల వివిధ పార్టీల నాయకులు లక్కం సత్యనారాయణ, సుధాకర్‌రెడ్డి, అమీర్‌అలీ, వెంకట్‌రెడ్డి, అబ్జల్,పోచయ్య,వార్డు సభ్యులు అనురాధ, మల్లేశ్వరి, రుక్క మ్మ, రాజు,సరళ, అరుణ, మాణిక్యం, గ్రామస్తులు అంజనేయులు, బం దయ్య, అనీల్,శ్రీను, నర్సింలు, గోపాల్, లింగం, సత్యనారాయణ, సత్యయ్య, దేవయ్య పాల్గొన్నారు.

## సరైన వైద్యం అందక పసికందు మృతి

**-ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు**

**వికారాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** సరైన వైద్యం అందక పసి కందు మృతి చెందిన సంఘటన ఆదివారం వికారాబాద్ జిల్లా కేంద్రంలోని మహావీర్ ఆసుపత్రిలో చోటుచేసుకుంది. బాధిత కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..ఈ నెల 9వ తేదీన వికారాబాద్ పట్టణానికి చెందిన ప్రసాద్ భార్య కల్పన కు పురిటి నొప్పులు రావడంతో కుటుంబ సభ్యులు మున్సిపల్ పరిధిలో ఉన్న మహావీర్ ఆసుపత్రికి తీసుకువెళ్ళారు. ఆసుపత్రిలో చేర్పించిన కొద్ది సేపటికి కల్పన పండంటి మగ బిడ్డకు జన్మినిచ్చింది. తల్లి బిడ్డ ఆరోగ్యంగా ఉన్నారని వైద్యులు తెలుపడంతో కుటుంబ సభ్యులు ఎంతో సంతోషించారు. శనివారం సాయంత్రం పసి బిడ్డకు అస్వస్థత కలుగడంతో డ్యూటీ డాక్టర్‌కు కుటుంబ సభ్యులు విషయం తెలియజేశారు. వైద్యులు వచ్చి శిశువును పరీక్షించి చూసి ఫరవాలేదని వెళ్ళిపోయారు. శనివారం రాత్రి శిశువు ఆరోగ్య పరిస్థితి విషమించడంతో మరో మారు వైద్యులకు తెలిపారు. వైద్యులు కాస్తా ఆలస్యంగా రావడంతో పాటు, వైద్య పరికరాలు, ఇతర మందులు సకాలంలో అసుపత్రి ఫార్మసీ సిబ్బంది ఇవ్వకపోవడంతో శిశువు మృతిచెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. దీంతో పసి బిడ్డ మృతికి ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యమే కారణమంటూ కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. ఆసుపత్రిలో సరైన పరికరాలు లేక, డాక్టర్లు సరైన సమయానికి స్పందించకపోవడం వల్లనే మా బిడ్డను కోల్పోయామంటూ తల్లి కల్పన బోరున విలపించింది. విషయం తెలుసుకున్న వికారాబాద్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను సముదాయించారు. పసి బిడ్డ చావుకు కారణమైన ఆసుపత్రి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ టంగుటూరి శ్రీను తెలిపారు.



పోలింగ్ కేంద్రాల జాబితాను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం

**వికారాబాద్, మార్చి 12, ప్రభాతవార్త:** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారులు తెలిపారు. జిల్లాలో 17 మండలాల్లో 18 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. వికారాబాద్ మండలంలో రెండు పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అదికారులు పేర్కొన్నారు. జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నుంచి ఎన్నికల అధికారులు, సిబ్బంది ఆదివారం సాయంత్రం పోలింగ్ కేంద్రాలకు బయల్దేదారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.


విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

## చిల్లర రాజకీయాలు మానుకోండి

**- నేతలపై నిందలు వేస్తే సహించం**

**- కాంగ్రెస్ నేతలకు హెచ్చరికలు చేసిన బీఆర్ఎస్ నేతలు**

**నందిగామ మార్చి12,ప్రభాతవార్త :** ఓటు –సీటు కోసం విలువలు మరిచి,స్వార్థ ప్రయోజనాల కోసం నీచ రాజకీయాలు చేస్తే సహించేది లేదని అంతిరెడ్డిగూడకు చెందిన బీఆర్ఎస్ నాయకులు ముక్త కంఠంతో హెచ్చరించారు.ఆదివారం నందిగామ మండలం అంతిరెడ్డి గూడ గ్రామంలో ఉప సర్పంచ్ మెక్కొండ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు.కొత్తగా ఏర్పడిన అంతిరెడ్డిగూడకు పంచాయతీ ఎన్నికలు జరగకుండా బీఆర్ఎస్ నేతలు ఆపారని బురద జల్లడం సరికాదన్నారు.ఎన్నికలలో గెలిచిన నందిగామ గ్రామపంచాయతీ పాలకవర్గం పూర్తి స్థాయిలో ఐదెండ్లు కొనసాగించాలనే నేపంతోనే సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డి సుప్రీం కోర్టు వెళ్లి స్టే తెచ్చారని ఉప సర్పంచ్ తెలిపారు.అంతిరెడ్డిగూడ గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసింది. సర్పంచ్ వెంకట్ రెడ్డి కాదా? అని ప్రశ్నించారు.స్వార్థ రాజకీయాల కోసం వీర్లపల్లి శంకర్ మాటలు విని అన్నదమ్ములా వున్న అంతిరెడ్డిగూడ,జంగోని గూడ, గ్రామ యువకుల మధ్య రాజకీయ కార్చిచ్చు రగిల్చారని ధ్వజమెత్తారు.ఈ సమావేశంలో చెన్నయ్య గడ్డల శ్రీశైలం ,శేఖర్, జి.హన్మంతు, ఎం.ప్రవీణ్, వెంకటేష్,రాజు,గడ్డల యాదగిరి,పాండు,పి.రాజు,వెదంచారి,మహేష్,ఎం.సత్యం ,శివప్ప,లక్ష్మీనారాయణ,నరేష్,తదితరులు పాల్గొన్నారు.

## కరాటేలో విద్యార్థులకు శిక్షణ


శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 12,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండలంలోని ఫిర్జాపూర్ గ్రామంలో ఆదివారం కరాటె విద్యార్థులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమాన్ని మాస్టర్ రాజు ఆద్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రంగారెడ్డి జిల్లా ఛీఫ్ ఇన్స్ట్రక్టర్ రమేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కరాటే విద్య ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. కాస్లాబాద్, రావిర్యాల, కాస్లాబాద్‌తాండల నుంచి దాదాపు 80మంది విద్యార్థులకు శిక్షణ ఇచ్చినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో యాదయ్య, రాములు, ఎల్లప్ప, తాహెర్, సికిందర్ పాల్గొన్నారు.

## మురుగు నీటితో దర్శనమిస్తున్న పల్లెలు

**పట్టించుకోని పాలకులు : బోయ కుర్మయ్య**


గ్రామంలో రోడ్లపై పారుతున్న మురుగునీరును పరిశీలిస్తున్న కుర్మయ్య

**జిల్లెడు చౌదరిగూడ, మార్చి 12,(ప్రభాతవార్త):** బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రామాలను అభివృద్ధి పరచడంలో పూర్తిగా విఫలమైందని బిజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య అన్నారు. ఆదివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని లచ్చంపేట గ్రామంలో ప్రజా గోస బిజెపి బరోసా బస్తీబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఆయా కాలనీలలో పర్యటించారు. గ్రామంలోని ఆయా కాలనీలలో మురుగు కాలువలు లేకపోవడం వల్లన మురుగు నీరు మొత్తం రోడ్లపై పారుతుందని అన్నారు. దీంతో ప్రజలకు అంటురోగాలు వచ్చే అవకాశం ఉందని ఆయన పెర్కొన్నారు. గ్రామంలో ఎప్పటి కప్పుడు పారిశుద్య కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఎంతైన ఉందని ఆయన తెలిపారు. అలాగె గ్రామంలో సిసి రోడ్లు లేకపోవడం వల్లన వర్షాకాలంలో రోడ్లు మొత్తం బురదమయంగ మారె అవకాశం ఉందని ఆయన తెలిపారు. గ్రామానికి బస్సు సౌకర్యం కూడ లేదని అన్నారు. సంబధిత అధికారులు స్పందించి గ్రామంలో గల సమస్యలను పరిష్కరించాలని లేని యేడల బిజెపి ఆద్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని ఆయన హెచ్చరించారు. బిజెపి మండల ప్రధాన కార్యదర్శి సురేష్, కృష్ణయ్య, యాదయ్య, హరిప్రసాద్, శ్రీకాంత్, నర్సింహులు, శ్రీశైలం, సత్యం, బీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## చౌదర్‌పల్లిలో సిసి రోడ్డు పనులు ప్రారంభం


సిసి రోడ్డు పనులకు భూమిపూజ చేస్తున్న దృశ్యం

**తలకొండపల్లి మార్చి12,ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని సర్పంచ్ చంద్రయ్య పేర్కొన్నారు. ఆదివారం తలకొండపల్లి మండల పరిధిలోని చౌదర్‌పల్లి గ్రామంలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ నిధులు ఎన్ఆర్ఈజీఎస్ నుండి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ సహకారంతో మంజూరైన 5లక్షల రూపాయల సిసి రోడ్డు పనులకు సర్పంచ్ చంద్రయ్య శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తన యుడు రామస్వామి,మాజీ ఎంపిటిసి భగవాన్ రెడ్డి,వార్డు మెంబర్ శ్రీను ,మాజీ సర్పంచ్ బల మైసయ్య,మాజీ వార్డు మెంబర్ శేఖర్, స్కూల్ వైస్ చైర్మన్ మల్లయ్య ,కృష్ణా రెడ్డి,బాల్ జంగయ్య, సిఆర్‌పి మల్లేష్,కృష్ణయ్య ,శ్యాంసుందర్ ,శేఖర్ గౌడ్,ప్రసాద్, శ్రీశైలం,వెంకటయ్య,లక్ష్మయ్య,బాలయ్య,జగన్,ధనంజి,రామస్వామి,ఎ–గయ్య,బాలయ్య,తదితరులు పాల్గొన్నారు


బండిని వెంటనే అరెస్టు చేయాలని సీఐకి లికితపూర్వకంగా ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు.


నందిగామ బండి సంజయ్ దిష్టబొమ్మ దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


కొందుర్గులో బండి సంజయ్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



కొడంగల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# బండి.. నీకు పిచ్చాసుపత్రి పక్కా..

**- బీఆర్ఎస్ శ్రేణుల బండి సంజయ్‌కు స్ట్రాంగ్ వార్నింగ్**

**- ఆందోళనలు, ధర్నా దిష్టిబొమ్మల దహనం**

**షాద్‌నగర్, మార్చి 12, (ప్రభాతవార్త) :** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ కవితను నోటీసులు రావడంతో ఆ విషయమై స్పందించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఎమ్మెల్సీ కవిత విషయంలో తప్పుగా మాట్లాడటంతో బీఆర్ఎస్ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అందులో భాగంగానే ఆదివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ ఆదేశాల మేరకు షాద్‌నగర్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున ఆందోళన, నిరసన, ధర్నా కార్యక్రమాలు చేపట్టారు. షాద్‌నగర్ ముఖ్యకూడలిలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బీఆర్ఎస్ శ్రేణులు బండి సంజయ్ దిష్టిబొమ్మను చెప్పులతో కొట్టి ఊరేగించి దగ్ధం చేశారు. ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ... బండి సంజయ్ నీకు పిచ్చాసుపత్రి పక్కా అంటూ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. ఇష్టానుసారంగా మాట్లాడితే ఎవరు చూస్తు ఊరుకొరని, చెప్పులతో కొట్టి తరిమికొడతారిని హెచ్చరించారు. ఎమ్మెల్సీ కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యాలను వెంటనే వెనక్కి తీసుకొని బేషర త్తుగా క్షేమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. నోరు అదుపులో మాట్లాడాలని పలువురు మహిళ నాయకురాళ్లు, కౌన్సిలర్లు ఈ సందర్భంగా బండిసంజయ్‌ని హెచ్చరించారు. అనంతరం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ నవీన్ కుమారుకు బండి సంజయ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఖాజా ఇద్రీస్, షాద్‌నగర్ మున్సిపల్ చైర్మన్ నరేందర్, వైస్ చైర్మన్ నటరాజన్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మహిళా కౌన్సిలర్లు విశాల, మహేశ్వరి, జూపల్లి కౌసల్య, ప్రేమలత, సరితా యాదవ్, సుష్మారెడ్డి, వెంకట్రాంరెడ్డి, సీనియర్ నాయకులు యాదగిరియాదవ్, జూపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### బండి సంజయ్ వ్యాఖ్యలు అనైతికం

**నందిగామ మార్చి12,ప్రభాతవార్త :** బీఆర్ఎస్ అధినేత సిఎం కెసిఆర్ కూతూరు ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బండి సంజయ్‌పై కేసు నమోదు చేసి కఠినంగా చర్యలు తీసుకోవాలని జడ్పివైస్ చైర్మన్ ఈట గణేష్,నందిగామ సర్పంచ్ జిల్లెల వెంకట్ రెడ్డిలు డిమాండ్ చేశారు.ఆదివారం నందిగామ మండల కేంద్రంలో బండి సంజయ్ అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ అంబేద్కర్ చౌరస్తా వద్ద పాత జాతీయ రహదారిపై బండి సంజయ్ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలపై గౌరవ,మర్యాద లేని బండి సంజయ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని హిత భోద చేశారు.మహిళలను గౌరవించని బండి సంజయ్ పార్టీ అధ్యక్షుడిగా కోనసాగే అర్హత లేదని బిజెపి హైక మాండ్ ఆయనను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ రామయ్యకు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గోవింద్ అశోక్,ఎనుగొండ రమేష్ గౌడ్,చెగూరు సింగిల్ విండో చైర్మన్ జి.అశోక్,మాజీ చైర్మన్ ఎం.విఠల్ ,మాజీ ఎంపిపి,ఎం.శివశంకర్ గౌడ్,నాయకులు బండి రాజు,దార సురేష్,గడ్డం శ్రీనివాస్,కాట్న శ్రీశైలం,బుగ్గ నర్సింలు ,రాంబాబు, ఈశ్వర్ యాదవ్,రమేష్,అడ్వకేటు శ్రీనివాస్ రెడ్డి,శివ్వగల రమేష్,లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

### బండి సంజయ్ దిష్టిబొమ్మ దహనం

**కొందుర్గు, మార్చి 12, (ప్రభాతవార్త) :** అంతర్జాతీయ మహిళ దినోత్సవ నాడు తెలంగాణ జాగృతి వ్యవస్థపకురాలు ఎమ్మెల్సీ కవితను గూర్చి అనుచిత వ్యాఖ్యాలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఆదివారం బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు ఎల్గంటి శ్రీధర్‌రెడ్డి, మండల వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్ ఆధ్వర్యంలో కొందుర్గు ముఖ్య కూడలీలో బండి సంజయ్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం పోలీస్‌స్టేషన్ వరకు కార్యకర్తలతో కలిసి ర్యాలీగా వెళ్లి సంజయ్‌పై ఫిర్యాదు చేశారు. వెంటనే అరెస్టు చేసి చట్టపపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల మహిళ అధ్యక్షురాలు కొమరబండ సునిత, నాయకులు ఎదిరా రామకృష్ణ, రామగళ్ల సుందర్, భీమారం మాణయ్య, ఆకుల మాణయ్య, దుర్గారామచంద్రయ్య, రెడ్డి నర్సింలు, అన్నారం రవిగౌడ్, చిప్ప చందూ, రాజు, చెన్నయ్య, రాజు, సత్యం, మహేష్, యాదయ్య, శర్ఫుద్దీన్, సచిన్, నర్సింలు, ఆంజనేయులు, వాసూరి తదితరులుపాల్గొన్నారు.

### సంజయ్‌పై పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకుల ఫిర్యాదు

**కొడంగల్,మార్చి 12ప్రభాతవార్త**

రాష్ట్ర ముఖ్యమంత్రి కూతురు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై అనుచిత వాఖ్యలు చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌పై కేసు నమోదుతో చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకులు మున్సిపల్ కౌన్సిలర్ మధుసుదన్ యాదవ్,సర్పంచ్ సయ్యద్ అంజద్,మాజీ సర్పంచ్ రమేష్‌బాబులు డిమాండ్ చేశారు.ఈ మేరకు వారు ఆదివారం మహిళలు,కార్యకర్తలతో కలిసి స్దానిక పోలీస్‌స్టేషన్‌లో బండి సంజయ్‌పై ఫిర్యాదు చేశారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతు మహిళ అని కూడ చూడకుండా ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై బండిసంజయ్ అనుచిత వాఖ్యలు చేయడం సిగ్గుచేటన్నారు.బండి సంజయ్ వాఖ్యలు మహిళలను అగౌవరపరిచేలా ఉన్నాయని తక్షణమే ఆయన భేషరతుగా మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో రాష్ట్రంలో ఎక్కడా తిరుగనివ్వమని స్పష్టం చేశారు.బండిసంజయ్‌కు వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు.ఎమ్మెల్సీ కల్వకుంట కవితపై అనుచిత వాఖ్యలు చేసిన బండిసంజయ్‌పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని వారు ఏఎస్సైకి అందించిన వినతిపత్రంలో పేర్కొన్నారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.


అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డ తదితరులు.

## ఘనంగా తుల్జా భవానీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ట పూజలు

**పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి**

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 12, ప్రభాత వార్త:** మండలంలోని కాచవాని సింగారంలో నూతనంగా నిర్మించిన శ్రీ తుల్జా భవానీ దేవాలయంలో విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి పాల్గొని పూజలు చేశారు. ఆదివారం జరిగిన విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మంత్రి మాట్లాడుతూ దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలుగా ఉంటాయని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డికి ఆలయ నిర్వహకులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. విగ్రహ ప్రతిష్టాపన పూజ కార్యక్రమానికి మంత్రితో పాటు జడ్పీ చైర్మన్ ఎం. శరత్‌చంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఎం. సుధీర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కొంతం వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ బండారి శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు రమేశ్, కొర్రెముల సర్పంచ్ ఓరుగంటి వెంకటేశ్ గౌడ్, స్థానిక పంచాయతీ వార్డు సభ్యురాలు ఓరుగంటి సరళ గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు


విగ్రహ ప్రతిష్ట మహోత్సవాల్లో పాల్గొన్న భక్తులు

**మేడ్చల్, మార్చి 12. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని రాయిలాపూర్ గ్రామంలో శ్రీ బంగారు మైసమ్మ విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గత మూడు రోజులుగా జరుగుతున్న ఉత్సవాల్లో ఆదివారం ఉదయం వేద స్వస్తి గవ్యాంత పూజలు, వాస్తు నవగ్రహ హోమం. అవాహిత మండల హోమాలు, చండీ హోమం, బింబ శుద్ధి, జలాధివాసము, నీరాజన మంత్ర పుష్పము తదితర కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు మద్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నర్మదా గోపాల్‌రెడ్డి, మాజీ జడ్పిటిసి శైలజ హరినాథ్, మాజీ సర్పంచ్ సాయికుమార్, ఉప సర్పంచ్ శివలక్ష్మి, నాయకులు గోపాల్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, కిరణ్ పంతులు, ఆలయ కమిటి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేత

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 12, ప్రభాత వార్త:** మండలంలోని అవుశాపూర్ గ్రామంలో ఇటీవల మృతి చెందిన గీత కార్మికుడు బబ్బూరి అశోక్ గౌడ్ కుటుంబ సభ్యులకు ఆదివారం బీఆర్ఎస్ నాయకులు వేర్వేరుగా పదిహేను వేల రూపాయలు అందజేసినట్లు తెలిపారు. తాటి చెట్టుపై నుండి కిందపడి మృతి చెందిన గీత కార్మికుడు అశోక్ గౌడ్ కుటుంబ సభ్యులకు మంత్రి మల్లారెడ్డి ట్రస్ట్ తరపున ఐదు వేల రూపాయలు, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి తరపున ఐదువేల రూపాయలతో కలిపి పదివేల రూపాయలు విరాళంగా ఆర్థిక సహాయం అందజేశారు. ఇదే గ్రామానికి చెందిన మండల బీఆర్ఎస్ నాయకుడు డొంకెని శంకర్ గౌడ్ ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని గీత కార్మికుడి కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ ఏలుసాని అయిలయ్య యాదవ్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు డొంకెని బిక్షపతి గౌడ్, మాజీ ఎంపీటీసీ కొట్టి గోపాల్ రెడ్డి, వార్డు సభ్యులు బొడిగే శ్రీనివాస్ గౌడ్, కే. వీరేశం, స్థానిక నాయకులు బాబుగౌడ్, ఎం. వెంకటేశ్, గోరుకంటి నర్సింహ తదితరులు పాల్గొన్నారు.


మృతి చెందిన గీత కార్మికుడి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయల నగదును అందజేస్తున్న బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి


ఎన్నికైన కమిటీ సభ్యులు

**ఆల్ఇండియా అంబేద్కర్ రాష్ట ఉపాధ్యక్షులు బ్యేగరి రాజు అధ్యక్షతన**

## నూతన అంబేద్కర్ యువజన సంఘం ఎన్నిక

**మొయినాబాద్, మార్చి 12, ప్రభాతవార్త :** మొయినాబాద్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన అధ్యక్ష కమిటిని నియమించారు, ఈ కార్యాక్రమానికి ముఖ్య అతిధిలుగా ఆల్ఇండియా అంబేద్కర్ యువజనసంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షులు బ్యేగరి రాజు అధ్యక్షతన ఈ నూతన కమిటిని నియమించారు, ఈ కార్యాక్రమానికి పెద్ద ఎత్తున గ్రామ యువకులు పాల్గోన్నారు, ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి భ్యాగరి రాజు మాట్లాడుతూ ఈ దేశంలో ఏవరికోసమైనా, ఏవరి సిద్దాంతాల కోసమైనా పాటుపడాలన్నా, పనిచేయాలన్నా, అది ఒక అంబేద్కర్ కోసమే చేయాలన్నారు, అంబేద్కర్ అంటే అందరివాడని ఈ సమాజం నిజంగా ఏ రాజకీయ ప్రలోబాలకు గూరిచేయకుండా ఏ స్వార్ధం లేకుండా పాటించినప్పుడు ఈ దేశ స్దితిగతులు మారుతాయని, ఈ దేశంలో పుట్టిన ప్రతి ప్రాణికి అంబేద్కర్ స్వేచ్చానిచ్చాడన్నారు, కులాలకు, మతాలకు అతీతంగా డా.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రచించారన్నారు, అంబేద్కర్ లేకుంటే అనగారిన వర్గాలు నేటికి స్వేచ్చకు, హక్కు లకు అందనంత దూరంలో ఉండేదని గుర్తుచేశారు, యువకులంతా అంబేద్కర్ సిద్దాంతాలను ఈ సమాజంలో కి తీసుకెళ్లడానికి ముందుకురావాలని పిలుపునిచ్చా రు, అనంతరం కమిటి ని నిమించారు, నూతన కమిటిలో గ్రామ కమిటి అధ్యక్ష నిగా గడ్డం కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు, ఉపాధ్యాక్షులుగా దప్పుశ్రీనివాస్, ఎర్ర రాములు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం సుధాకర్, ప్రచార కార్యదర్శిగా కత్తుల అశోక్, గడ్డం మల్లేష్, కోశాధికారి గడ్డం సుధాకర్, సాంస్కృతిక కార్యాదర్శి ఎర్ర ప్రవీణ్, గడ్డం చందు, సలహదారులుగా ఎర్ర బుచ్చయ్య, గడ్డం రాజు, గడ్డం నవీన్, చిల్కూర్ రాములు, ఎర్ర యాదయ్య, కార్యవర్గ సభ్యులు మొల్గరి మల్లేష్, ఎర్ర కుమార్, తధితరులు నూతన కమిటిలో భాగస్వాములయ్యారు, రాష్ట్ర ఉపాధ్యాక్షుడు రాజు మాట్లాడుతూ నూతన కమిటి అధ్యక్షులు మరియు కమిటికి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ సమయం నుండి మీరంతా అంబేద్కర్ సైనికులుగా పనిచేయాలన్నారు, అధ్యక్షుడు గడ్డం నవీన్ మాట్లాడుతూ నాకు ఇంత గోప్ప అవకా శాన్ని ఇచ్చిన ఆల్ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర ఉపాధ్యాక్షుడు రాజు అన్నకు మరియు నాకు సహకరించిన గ్రామస్దులకు కృతజ్ఞాతలు తెలిపుతు, అంబేద్కర్ ఆశయాల కోసం పనిచేస్తానని, అంబేద్కర్ యోక్క ఆలోచనా విధానం ప్రతి ఒక్కరి గుండెకు తాకేట్టుగా పనిచేస్తానన్నారు,

## గ్రామ పంచాయతి నిధుల ఫ్రీజింగ్‌తో సర్పంచ్‌లు ఆత్మహత్యలకు పాల్పడే దుస్థితి

**గౌడవెల్లి గ్రామ సర్పంచ్ సురేందర్ ముదిరాజ్**

**మేడ్చల్, మార్చి 12. ప్రభాతవార్త :** గ్రామ పంచాయతీ నిధులను రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీజింగ్ చేసి సర్పంచ్‌లను ఇబ్బందులకు గురి చేస్తున్నదని గౌడవెల్లి గ్రామ సర్పంచ్, రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరం అధికార ప్రతినిధి సురేందర్ ముదిరాజ్ అన్నాడు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ నిధులు, స్టేట్ ఫైనాన్స్, కేంద్ర నిధులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఫ్రీజింగ్ పేరిట తమ అవసరాలకు మళ్లించుకుని సర్పంచ్‌లను కష్టాల్లో ముంచిందని ఆరోపించాడు. ఆరు నెలల నుండి గ్రామాల్లో చేసిన పనులకు బిల్లులు రాక కొంతమంది సర్పంచ్‌లు ఆత్మహత్యకు పాల్పడుతున్నారని, అదే విదంగా బిల్లులు కాని కారణంగా కాంట్రాక్టర్లు కూడ కొత్త పనులు చేయడం లేదని అన్నాడు. గ్రామ పంచాయతి కార్మికులకు కూడ వేతనాలు రాక నిరసన చేపడుతున్న దుస్తితి వచ్చిందన్నాడు. ఫ్రీజింగ్‌ను తొలగించాలని లేని ఎడల జిల్లా, రాష్ట్ర స్థాయిలో ప్రభుత్వం పై పోరాటం చేయక తప్పదని అన్నాడు.

## రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న ఏపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి

**కీసర,మార్చి12,ప్రభాతవార్త:** కీసరగుట్ట శ్రీ భవానీ రామలింగేశ్వరస్వామిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి ఆదివారం దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ చైర్మన్ తటాకం రమేష్‌శర్మ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.అనంతరం గర్బాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.పూలమాలతో సన్మానించి,తీర్ద ప్రసాదం అందజేశారు.కీసర తహశీల్దార్ గౌరివత్సల,ఆలయ ఈఓ సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వరస్వామిని సేవలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడి


మహాశివుని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న సమాజం ప్రతినిధులు

## ఘనంగా మహాశివుని విగ్రహా ప్రతిష్టాపన

**తాండూరు, మార్చి 12, ప్రభాతవార్త :** తాండూరు పట్టణంలోని వీరశైవ సమాజంకు చెందిన రుద్రభూమిలో మహాశివుని విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆదివారం వీరశైవ సమాజం ఆద్వర్యంలో విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ప్రముఖ పండితులు మహంతయ్య స్వామి సమక్షంలో విగ్రహా ప్రతిష్టాపన చేపట్టారు. ఈ కార్యక్రమంలో సమాజం అధ్యక్షులు పటేల్ శ్రీశైలంతో పాటు సమాజం సభ్యులు పాల్గొని పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సమాజం ప్రతినిధులు మట్లాడుతూ.. వీరశైవ సమాజం సభ్యులు సహాకారంతో రుద్రభూమిని అభివృద్ధి పరచడం జరుగుతుందని తెలిపారు. రానున్న రోజులలో మరిన్ని మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం ప్రతినిధులు తంబాకు చంద్రశేఖర్, గాజుల శాంతుకుమార్, కోర్వార్ నగేష్, బస్వరాజ్, పటేల్ విజయ్‌కుమార్, బంటారం భద్రేశ్వర్, చెన్‌బసప్ప, సమాజం పెద్దలు, యువదళ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఆస్తి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలి


మున్సిపల్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం నిర్వహించిన కమిషనర్ రాములు

**మేడ్చల్, మార్చి 12. ప్రభాతవార్త :** ఆస్తి పన్ను బకాయిల వసూళ్లు వేగవంతం చేయాలని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ రాములు అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో ఆస్తి పన్ను వసూ ళ్లపై సిబ్బందితో కమిషనర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక సంవత్సరం ముగిస్తున్నందున పన్నుల వసూళ్లు వందశాతం చేసేందుకు కృషి చేయాలని సూచించారు. మొండి బకాయిదారులకు రెడ్ నోటీస్‌లు అందజేయాలని తెలిపారు. అదే విదంగా పన్ను వసూళ్లకు ప్రత్యేకంగా పది బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటికి తిరిగి ఉద యం 7 గంటల నుండి సాయంత్రం 7 గంటల వరకు వసూళ్లు చేస్తున్నామని, ప్రజలు సహకరించి పన్ను చెల్లించి ఫెనాల్టీలకు గురికాకుండా ఉండాలని కోరారు.మున్సిపల్ ఇంచార్జ్ ఆర్ఓ రాంచెందర్, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, జానీ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉత్తమ పౌరులుగా ఎదగాలి

**కొత్తూర్, మార్చి 12, ప్రభాతవార్త :** కొత్తూర్ మున్సిపాలిటీ పరిధిలోని స్టేషన్ తిమ్మాపూర్‌లో గల శాంతినికేతన్ మోడల్ హై స్కూల్‌లో 10వ తరగతి విద్యనభ్యస్తున్న విద్యార్థులకు వార్షిక పరీక్షలు దగ్గర పడుతుండడంతో విద్యాభ్యాసాన్ని పూర్తి చేసుకుని పాఠశాలను వదిలి వెళ్లనున్న సందర్భంగా వారికి శనివారం వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కరస్పాండెంట్ కోస్గి శ్రీనివాస్ మాట్లాడుతూ 10వ తరగతి పరీక్షలు ఆత్మవిశ్వాసంతో రాయాలని విద్యార్థులు అందరూ కలిసి వందశాతం ఉత్తీర్ణతను సాధించడంతో పాటు విద్యార్థులందరూ 10/10 జీపీఏ సాధించేందుకు ప్రయత్నించాలన్నారు. విద్యార్థి జీవితంలో పాఠ శాలలో గడిపిన కాలం వారి జీవితాలలో అత్యంత విలువైనదని, ఈ సమయంలో పొందిన నేర్చుకున్న పాఠాలు, సంపాధించిన జ్ఞానంతో జీవితంలో మంచి పౌరులుగా ఉన్నత స్థానాలకు ఎదగాలని కరస్పాండెంట్ కోస్గి శ్రీనివాస్ తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు దేశభక్తిగీతాలు, జానపద గీతాలు, జాగృతి గేయాలకు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. డైరెక్టర్ కోస్గి రవీందర్, ప్రిన్సిపల్ జయేందర్‌రెడ్డి, శ్రీను, దేశ్య, జోసఫ్, దామోదర్, పుణ్యమ్మ, రజిత, సరిత, చంద్రకళ, వాణి, చైతన్య, భాను, శ్రీవాణి, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గురుకుల పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు

**కొడంగల్, మార్చి 12ప్రభాతవార్త**

కొడంగల్ పట్టణ శివారులోని మహాత్మా జ్యోతిభా పూలే గురుకుల పాఠశాలలో విద్యార్థులు పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఆదివారం పాఠశాలలో తల్లిదండ్రులకు పాదపూజ చేయడం తల్లిదండ్రుల గొప్పతనం గురించి పిల్లలకు తెలిసే కార్యక్రమాన్ని తెలుగు పండితులు అక్కి శ్రీనివాస మూర్తి నిర్వహించారు. అలాగే పాఠశాల ఆవరణలో పాఠశాల అంటే అన్ని మతాల దేవాలయంగా అందరు కలిసి ఉండేలా మెదుగు పూలతో ఓం, శిలువ, అర్ధచంద్రుడు స్టార్ గుర్తులను ఒకే సర్కిల్‌లో ఏర్పాటు చేసి అందరు ఒక్కటే అనే విధంగా ఏర్పాటు చేయడం అందరిని ఆకర్షించింది. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ రవీంద్ర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం నిర్వహించిన విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఎం. శంకర్‌బాబు, ఉపాధ్యాయులు చంద్రశేఖర్, ఏసురత్నం. వి. గోపాల్, జే. నరేష్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు సేవాగుణం అలవర్చుకోవాలి

**కడ్తాల, మార్చి 12 ప్రభాతవార్త :** సమాజంలో ప్రతి ఒక్కరూ తాము సంపాదించిన దాంట్లో కొంతమేర ప్రజాసేవకు వినియోగించి మంచిపేరు తెచ్చుకోవాలని తెలంగాణ హైకోర్టు అడ్వకేట్ అసోసియేషన్ అధ్యక్షులు సీనియర్ న్యాయవాది వి. రఘునాథ్ అన్నారు. ఆదివారం కడ్తాల మండల కేంద్రంలో తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రజా చలివేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సీనియర్ న్యాయవాది తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ అసోసియేషన్ అధ్యక్షులు వి. రఘునాథ్ రిబ్బన్ కట్‌చేసి ప్రారంభించారు. అంతకు ముందు సావిత్రిభాయి పూలె, స్వామి వివేకానంద, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సేవలోనే నిజమైన సంతృప్తి దాగి ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కడ్తాల మండల బహుజన సామాజిక గిరిజన ముద్దుబిడ్డ జడ్పీటిసి జర్పుల దశరథ్ నాయక్, తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్, వైస్ ఎంపిపి బావండ్ల ఆనంద్, కడ్తాల్ మండల కో ఆప్షన్ సభ్యులు జహంగీర్ బాబా, కర్కల్‌పహాడ్ ఎంపిటిసి లచ్చిరామ్‌నాయక్, చల్లంపల్లి ఎంపిటిసి మంజుల చంద్రమౌళి, కడ్తాల్ ఉపసర్పంచ్ కడారి రామకృష్ణ, అల్మాస్‌పల్లి సర్పంచ్ పోతుగంటి శంకర్, ఉపసర్పంచ్ అనిల్ యాదవ్, వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సిలివెరు మాధవులు, కడ్తాల్ మండల అంబేద్కర్ యువజన సంఘల అధ్యక్షులు దాసు, ప్రధాన కార్యదర్శి కంబాల వెంకటేష్, కడ్తాల్ మండల బిసి సంఘం అధ్యక్షుడు పిప్పళ్ల వెంకటేష్, బిసి సంఘం ప్రధాన కార్యదర్శి మూడరవి, వార్డు సభ్యులు మహేష్, రాయికంటి బిక్షపతి, పెరుమళ్ల మల్లయ్య, మంకి మమత శ్రీను, గురిగళ్ల జయమ్మ రామచంద్రయ్య, బిజెపి కడ్తాల్ మండల అధ్యక్షులు మాన్యనాయక్, బిజెపి నేత మోహన్‌రెడ్డి, ప్రేమ్‌నాయక్, సాయిలు, మాజీ ఎంపిపి వీరయ్య, యువకులు క్యామ రాజేష్, ఈర్షాద్, కాలె వెంకటేష్, సంజయ్, నూకం శివ, కేషాని శ్రీరాములు, బోళ్ల నరేష్, గోరటి కృష్ణ, కుమరగౌడ్, డాన్ శ్రీనునాయక్, వగ్గు మహేష్, కాలెశ్రీను, మల్లేష్‌నాయక్, కావలి కుమార్, కాలెఅంజి, ప్రశాంత్, మోగిల్ల చెన్నయ్య, నార్లకంటి లక్ష్మీనారాయణ, నార్లకంటి చంద్రశేఖర్, వరికుప్పల మహేష్, కంబాల మల్లేష్, ఎర్రోళ్ల జంగయ్య, పోచమ్మగడ్డ తండా సాలార్‌పూర్ మల్లేష్ నాయక్, కాంగ్రెస్ నాయకులు వగ్గు మహేష్, కిషన్‌నాయక్, బిజెపి యువకులు సోను, బిక్యానాయక్, క్యామ మహేష్, జంగం వెంకటేష్, యువకులు యువజన సంఘం సభ్యులు విద్యార్థులు, గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి చేస్తున్న కుట్రలకు ఎవరూ భయపడరు

**నంగునూర్, మార్చి 12, ప్రభాతవార్త :** బిజెపి చేస్తున్న కుట్రలకు అరా చకాలకు రాష్ట్ర ప్రభుత్వం భయపడదని ఎఎంసి చైర్మన్ రాగుల సారయ్య, మాజీ ఎంపిపి జాప శ్రీకాంత్‌రెడ్డి. రాష్ట్ర అయిల్ ఫామ్ రైతు సొసైటీ వెల్ఫేర్ ఉపాధ్యక్షులు ఎడ్ల సోమిరెడ్డిలు అన్నారు. అదివారం వారు మండల పరిధిలోని సిద్దన్నపేట మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వం అని న రంగాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే ఓర్వలేక కేంద్రంలోని బిజెపి సర్కారు బిఆర్ఎస్ నాయకులపై ఈడీ, సీబీఐ విచారణ పేరుతో వేధింపులకు గురిచేస్తుందని మండిపడ్డారు. అన్నివర్గాల సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ సర్కారు ముందుకు సాగు తుందన్నారు. రైతుల సంక్షేమానికి దేశంలో ఎక్కడ లేని విధంగా అనేక పథకాలు అమలు చేస్తున్న ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. సమయం వచ్చినప్పుడు బిజెపికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. సమావేశంలో పార్టీ నాయకులు కృష్ణారెడ్డి, మహిపాల్‌రెడ్డి, సంఘు పురేందర్, వేణుచక్రవర్తి, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అభ్యుదయ సంఘం నూతన కార్యవర్గం

**సిద్దిపేట రూరల్, మార్చి 12, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణ పరిధిలోని లింగారెడ్డిపల్లిలో అదివారం డాక్టర్ బి.అర్.అంబేద్కర్ సంఘం సాధారణ సమావేశం నిర్వహించి ఈ సందర్భంగా డాక్టర్ బి.అర్.అంబేద్కర్ అభ్యు దయ సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. గౌరవ సభ్యులు మెరుగు మహేష్ ఎన్నికల ఇంచార్జిగా వ్యవహరించగా మాల కులానికి చెందిన 144 కుటుంబాల సభ్యులు ఓటును వినియోగించుకున్నారు. ఎన్నికలో అధ్యక్షులుగా మద్దెల రవి, ఉపాధ్యక్షులుగా తప్పట రమేష్, జక్కుల భరత్, ప్రధాన కార్యదర్శిగా మెరుగు మాధవ్, కోశాధికారిగా పోతుల అనందం, క్రీడా కార్యదర్శులుగా మెరుగు మలేష్, మద్దెల శ్రవణ్, బండి అనిల్, సమాచారకర్తగా కోతుల అఖిల్‌ను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో మెరుగు మల్లేశం, బండి రంగయ్య, పోతుల మోహన్, పోతుల నరసింహులు, మద్దెల ఊషయ్య, మెరుగు రాజు, చింతకింది మల్లేశం , పోతుల రమేష్, మెరుగు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి 14న ఛలో హైదరాబాద్‌కు తరలిరండి

**-డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్**

**గజ్వేల్, మార్చి 12 (ప్రభాతవార్త):** బిజెపి పాలనలో దేశ వ్యాప్తంగా దళితులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ రాజ్యాంగం, రిజర్వేషన్లు, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం ఈనెల 14న హైద్రాబాద్ ఇందిరాపార్కు వద్ద మహా ధర్నాకు ప్రజలు తరలిరావాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ పిలుపునిచ్చారు. ఆదివారం గజ్వేల్‌లో అంబేద్కర్ విగ్రహం వద్ద ఛలో హైద్రాబాద్ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ కేంద్రంలో ఆర్ఎస్ఎస్ కనుసన్నల్లో తొమ్మిదేళ్ళుగా కొనసాగుతున్న బిజెపి పరిపాలనలో దళితులు, మహిళలు, మైనార్టీలపై రెట్టింపు స్థాయిలో దాడులు, దౌర్జన్యాలు పెరిగాయని, దేశ వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ చట్టాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండస్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లిని దర్శించుకున్న ఎఫ్‌డిసి చైర్మన్

**మర్కుక్, మార్చి 12 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పెద్దమ్మతల్లి కళ్యాణ మహోత్సవంలో రాష్ట్ర ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ముదిరాజ్ సంఘం నేతలు శాలువాతో సత్కరించి అమ్మవారి ప్రసాదాన్ని అందించారు. ఈసందర్భంగా ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దమ్మ దేవాలయ నిర్మాణానికి సిఎం కెసిఆర్, మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్ళి రూ.50 లక్షల నిధులు మంజూరయ్యేలా కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్ పాల్గొన్నారు.

# దళితవాడల కాలనీల వద్ద మృతదేహాలను పూడ్చొద్దు

**ఎమ్మెల్యే కార్యాలయంపైకి ఎక్కి పెట్రోల్ పోసుకోని యువకుడు ఆత్మహత్యాయత్నం**

**చేవెళ్ల, దామరిగిద్దలలో దళిత కాలనీలో మృతదేహాలను పూడ్చోదంటూ ఆందోళన**

**144 సెక్షన్ విధించిన స్పందించని వైనం**



ఆత్మహత్యాయత్నం చేసిన వ్యక్తితోపాటు ఆందోళన చేస్తున్న యువకులను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

**చేవెళ్ల, మార్చి,12 ప్రభాతవార్త :** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలంలోని దామరిగిద్ద గ్రామంలో స్మశాన వాటిక సంఘటనతో గ్రామంతా గత కొన్ని రోజులుగా అట్టుడుకుతుంది, మాల, మాదిగల మధ్య, ఇతర అగ్రవర్ణాల మధ్య అగ్గిరాజుకుంది, దామరిగిద్ద గ్రామంలో దళితవాడల వద్ద శవాలు పూడ్చోద్దు, కాల్చోద్దంటు దళితులు డిమాండ్ చేస్తున్నాయి, గత కొన్ని రోజులుగా గ్రామం లో పోలీసుల లాఠీ చార్జ్, 144 సెక్షన్ పెట్టినా గొడవలు ఆగలే దు, ఇంత జరుగుతున్నా, అధికారులు, ఎమ్మెల్యే మాత్రం ఇప్పటికి ఎలాంటి చర్యలు తీసుకోడం లేదన్నారు, దళితుల ఇళ్ల మధ్య ఉన్న పురాతన శ్మశాన వాటికలో ఒక్కసారిగా కుల వివక్ష కట్టలు తెంచుకుంది, వారం రోజులుగా అట్టుడికిన సమస్య, చివరకు ఓ దళిత వ్యక్తి చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యం పైకి పెట్రౌల్ డబ్బాతో వెళ్లి ఆత్మాహత్యాయత్నానికి దారితీసింది, మరోపక్క పోలీ సులు రాజకీయ నాయకుల కనుసన్నల్లోనే వింత నాటకానికి శ్రీకారం చుట్టి మాకేం తేలియదన్నట్లుగా వ్యవహరించారు, ఒక మాటల్లో చెప్పాలంటే చట్టాన్ని చేతులోకి తీసుకోని సామాన్యులకు న్యాయం జరగకుండా అడ్డుకున్నారని ఆరోప నలు వచ్చాయి, పూర్తి వివరాల్లోకి వెళ్తే, వెకుంఠ దామాలు ఉన్నపటికి వారం రోజులుగా దామరిగిద్ద గ్రామంలో దళితుల ఇళ్ల మద్య, ఉన్న పూరతన స్మశాన వాటికలో యదావిదిగా దహన కార్యాక్రమాలు నిర్వహిస్తామని బిసి సామాజికి వర్గం వారు కులాలకు అతీతంగా ఏర్పాటు చేసిన వెకుంఠ దామల్లో నిర్వహించాలని దళిత సామాజికి వర్గం వారి మధ్య వివాదం నడుస్తుంది, అయితే ఈ వివిదం నెలకోన్న నేపధ్యంలో చేవెళ్ల పోలీసులు ఆగ్రామంలో శాంతి భద్రతలకు విగాతం కలగకుండా పలుచర్యలు తీసుకున్నారు, సమస్య పరిష్కారం అయేంత వరకు అక్కడే పలువురు పోలీ సు సిబ్బందిన విధుల్లో ఉంచారు, తీరా శుక్రవారం నాడు రాత్రి బిసి వర్గ సామాజిక వర్గానికిచెందిన ఓ మహిల చనిపోవడంతో పూరాతన స్మశాన వాటికలోనే అంత్యక్రియలు చేస్తామని పట్టుబట్టారు, కాగ ఇళ్ల మధ్య ఉన్న స్మశానంలో కాకుండా వైకుంఠ దామంలో అంత్యక్రియలు జరగాలని దళిత సంఘాలు తెలిపారు, అదేమి పట్టించుకోకుండా ఎస్సీలు అంత్యక్రియలు చేసేచోట అంత్యక్రియలు చేయమం టు భీష్మించుకోని కుర్చున్నారు, శనివారం



పెట్రోల్ డబ్బాతో యువకుడు ఆత్మహత్యాయత్నం చేస్తున్న దృశ్యం

ఎలాగైనా దళిత ఇండ్లమధ్య ఉన్న స్మశాన వాటికలోనే మహిళ అంత్యక్రియలు చేస్తామని చెప్పడంతో విషయం తెలుసుకున్న పోలీసులు పెద్ద ఎత్తున గ్రామానికి చేరుకోని 144 సెక్షన్ విధించారు, ఇక్కడే మరో ట్విస్ట్ చేవెళ్ల పోలీసులు ఇరువర్గాల వారిని కోంత మంది ముఖ్యమైన వాల్లను స్టేషన్‌కు పిలిపించి ఇరువర్గాలతో మాట్లాడు తున్నట్లు నటించి ఎట్టకేలకు రాజకీయ నాయకులు కనుసన్నల్లోనే వైకుంఠ దామంలో కాకుండా దళితుల ఇండ్ల మధ్యలో ఉన్న స్మశాన వాటికలోనే మహిళ అంత్యక్రియలు జరిపి పోలీసులు చట్టాన్ని చేతులోకి తీసుకోని షభాష్ అని పించుకున్నారు, మరోపక్క మాట్లాడడానికి వచ్చిన దళిత సంఘాల వారిని మాత్రం పోలీస్‌స్టేషన్‌లో నుండి బయటకు రాకుండా గేట్లకు తాళం వేసి మరిం తగా వివాదానికి తెరలేపారు, చేవెళ్ల సిఐ వెంకటేశ్వర్‌లు మాట్లాడుతున్నట్లు నట్టిస్తునే , ఏసిపి ప్రభాకర్ కనుసన్నల్లోనే అనాధికారంగా నిర్భంధించారు, ఎందికిలా చేసారు, సార్ అన్నవాళ్ల మాటకు సమాధానం చెప్పకుండా దాటవేసారు, చేవెళ్ల పోలీసుల తీరును చూసి తీవ్ర స్థాయిలో మండిపడ్డ దళిత నాయకుడు ఏర్పుల అంజయ్య, పోలీసుల తీరుకు వేతిరేకంగా పోలీసుల ముం ధ్యే న్యాయం జరగని కారణంగానే తాను ఆత్మహత్య చేసుకుంటున్నానని చెప్పి, భయటికి వెళ్లిపోయాడు, అన్నట్లుగానేనే పెట్రోల్ బాటిల్‌తో చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం పైకి ఎక్కి పెట్రౌల్ పోసుకోని ఆత్మహత్యకు ప్రయత్నించాడు, పోలీసులు పాత్రికేయుల సమన్మయంతో అతని కాపాడారు, చివరకు గ్రామస్తులు, దళిత సంఘాల నాయకులు అక్కడికి చేరుకోని చేవెళ్ల ఎమ్మెల్యే డౌన్, డౌన్ అంటు నినాధాలతో క్యాంపు కార్యాలయం దద్దరిల్లింది, ఎమ్మెల్యే వచ్చి న్యాయం చేసేంతవరకు వినే ప్రసక్తిలేదని తేల్చిచెప్పారు, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కాలే యాదయ్య, క్యాంపు కార్యాలయానికి చేరుకోని పరిస్థితి తెలిసుకోని అధికారులతో మాట్లాడి రెండు రోజుల్లో సమస్య పరిష్కరించి నిరంతరం గ్రామ పరిధిలో ఏర్పాటుచేసిన వైకుంఠ దామంలోని అంత్యక్రియలు కోనసాగించాలని ఆదేశించారు, దినికి సంబంధించి జిల్లా కలెక్టర్, ఆర్‌డివో, తహశిల్దార్, ఎం.డీ.వో తగు ఉత్తర్వులు జారిచేసి సమస్యలు తలేత్తకుండా చూడాలని చెప్పారు.



మేడ్చల్ జిల్లాకు చెందిన బిజెపి నాయకులు కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసిన దృశ్యంల

## కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను కలిసిన జిల్లా బిజెపి నాయకులు

**శామీర్‌పేట, (మేడ్చల్ జిల్లా ప్రతినిధి), మార్చి 12, ప్రభాతవార్త**

హకీంపేట్‌లోని సిఐఎస్ఎఫ్‌లో జరిగిన కార్యక్రమంకు విచ్చేసిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను మేడ్చల్ జిల్లాకు చెందిన పలువురు బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగ కలిశారు. ఆదివారం ఉదయం మేడ్చల్ జిల్లా హకీంపేట్‌లోని సిఐఎస్ఎఫ్, నిసాలో 54వ పేరెడ్ డే (రేసింగ్‌డే) కార్యక్రమం జరిగింది. ఈ సందర్బంగ పాల్గొన్న కేంద్ర హోంమంత్రి అమిత్‌షాను వారు మర్యాదపూర్వకంగ కలిశారు. అదే విధంగ రాష్ట్ర గవర్నర్ తమిళిసైని, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డిలను కూడ కలిశారు. వీరితో పాటు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, ఎంపి బండి సంజయ్‌ను, ఎంపి డాక్టర్ కె.లక్ష్మణ్‌ను కూడ కలిసి మాట్లాడారు. కేంద్ర హోంమంత్రిని కలిసిన వారిలో మేడ్చల్ జిల్లా బిజెపి రూరల్ అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి జి.తిరుమలరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ ఎస్.మల్లారెడ్డి, పలువురు బిజెపి నాయకులు కూడ మర్యాదు పూర్వకంగా కలిశారు.

## ఉచిత ఆరోగ్య శిబిరం విజయవంతం

**శామీర్‌పేట, మార్చి 12, ప్రభాతవార్త**

తుర్కపల్లి గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం జరిగింది. ఆదివారం శామీర్‌పేట మండలంలోని తుర్కపల్లి గ్రామంలో డియర్ వన్ నియర్ వన్ ఫౌండేషన్ స్వచ్ఛంధ సేవా సంస్థ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ యశోధ హాస్పిటల్ వారి సౌజన్యంతో వృద్దులకు, వికలాంగులకు ఆరోగ్య సేవలు అందించటానికి ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహించారు. గుండె, మెదడు, నరాల, ఎముకల, గైనకాలజి, ఇతర సాధారణ వ్యాదులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి ఉచితంగ మందులు పంపిణీ చేశారు. దీనిలో ఆరోగ్య సేవలు అందించిన వారిలో వైద్యులు డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ సాయితేజ, డాక్టర్ అష్రఫ్‌ఒవైసి, సిబ్బంది ఉన్నారు. ఈ కార్యక్రమంలో డియర్ వన్ నియర్ వన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు సదుల కొండల్‌రెడ్డి, అధ్యక్షులు గోపాల్‌రెడ్డి, భానుచందర్, బాబు, అరవిండ్, బాబు తోడేటి శ్రీధర్‌రెడ్డి, ఓ బాబు, సందీప్‌రెడ్డి, రవికిరణ్‌రెడ్డి, తుర్కపల్లి ఆర్టిస్ట్ నారా విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అఫ్జల్‌ఖాన్‌ను అభినందించిన రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి

**శామీర్‌పేట, మార్చి 12, ప్రభాతవార్త**

సామాజిన సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్న కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఎండి.అఫ్జల్‌ఖాన్‌ను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి అభినందించారు. బిఆర్ఎస్ పార్టీ కోసం పాటుపడుతూ సామాజిక సేవా కార్యక్రమాలలో పాల్గొనటాన్ని మంత్రి మల్లారెడ్డి ప్రశంసించారు. ఆదివారం శామీర్‌పేటలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డిని బిఆర్ఎస్ నాయకులు సన్మానించారు. మంత్రి మల్లారెడ్డి ఈ సందర్బంగ మాట్లాడుతూ పార్టీలో, సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్న అఫ్జల్‌ఖాన్‌కు మంచి భవిషత్ ఉంటుందని, త్వరలో మంచి పదవి రావచ్చని మంత్రి అన్నారు. తన వంతు సహకారం పూర్తిగ ఉంటుందని మరింత ఎదగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రితో పాటు శామీర్‌పేట మండల ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్, గ్రామ మాజీ సర్పంచు బి.కిషోర్‌యాదవ్, ఉపసర్పంచు నర్ల రమేశ్‌యాదవ్, మండల నాయకులు వంగ వెంకట్‌రెడ్డి, కంటం కృష్ణారెడ్డి, దాసరి బాబు, వి.భూమిరెడ్డి, ఎండి నిసార్ అహ్మద్‌ఖాన్, డి.మైయ్య, చాంద్‌పాష, ఇస్మాయిల్‌ఖాన్, నర్సింహ్మారెడ్డి, ఉమర్, ఇర్ఫాన్, మేడి రవి, పవన్‌ముదిరాజ్, జి.విష్ణు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే

**శివ్వంపేట, మార్చి12 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం పెద్దగొట్టిముక్కుల గ్రామానికి చెందిన మాజీ సర్పంచి, ప్రముఖ సీనియర్ న్యాయవాది కవిత హన్మంత్‌రెడ్డి కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి తదితర ప్రజాప్రతినిధులు నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. కవిత హన్మంత్‌రెడ్డి కుమారుడి వివాహ వేడుకలు కండ్లకొయ్యలోని కేఎస్‌ఆర్ కన్వెన్షన్‌లో శనివారం రాత్రి జరిగింది. ఈ వివాహ రిసెప్షన్ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రాగౌడ్, జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు మన్సూర్, ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకట్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రమణాగౌడ్, దంతాన్‌పల్లి సర్పంచి కన్నారం దుర్గేష్, ఎంపీటీసీ సభ్యులు ఆకుల ఇందిరా శ్రీనివాస్, సులోచన ధర్మారెడ్డి, ఉప సర్పంచులు ఎం. నవీన్, ములుగు నాగేశ్వరరావు, ప్రభాకర్‌రెడ్డి మురళీధర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వీరేష్ ఉన్నారు.

## రేపటి నుంచి సప్తహా భజన ప్రారంభం

**మనూర్, మార్చి 12, ప్రభాతవార్త:** మండలంలోని మాయికోడ్ గ్రామం లో ఈనెల 14వ తారీఖు నుంచి సప్తహా భజన కార్యక్రమాలను ప్రారంభించ నున్నట్లు గ్రామస్థులు పేర్కొన్నారు. గ్రామంలోని రేవప్పయ్య ఆలయ వార్షికోత్సవాలను పురస్కరించుకుని ప్రతి సంవత్సరం లాగే ఈ మారు సైతం ఆలయంలో భజన కార్యక్రమాలను వారంరోజులపాటు రౌండ్ ద క్లాక్‌గా (24 గంటలు) చేపట్టామన్నారు. ఆలయంలో వార్షికోత్సవ ఉత్సవాలు తెలుగు నూతన సంవత్సరమైన ఉగాది పర్వదినం వరకు కొనసాగుతాయన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు పూర్తి

**కొడంగల్, మార్చి 12ప్రభాతవార్త**

హైద్రాబాద్, రంగారెడ్డి, మహబుబ్‌నగర్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంభందించి కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో ఎన్నికల అధికారులు ఏర్పాట్లను పూర్తి చేశారు. సోమవారం జరుగునున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఎన్నికల పోలింగ్ ప్రక్రియ కొనసాగుతుందని ఎన్నికల పోలింగ్ అధికారి నర్సింహరెడ్డి, ఏపీఓ శివకుమార్‌లు తెలిపారు. ఇందుకుగాను కొడంగల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 77 పోలింగ్ కేంద్రానికి పోలింగ్ బాక్స్‌లను తరలించి పరిశీలించడం జరిగిందన్నారు. కొడంగల్ నియోజకవర్గం మొత్తం ఓటర్లు 255 మంది తమ ఓటు హక్కును వినియోగించుకో నుండగా అందులో కొడంగల్ మండలానికి సంభందించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 77 పోలింగ్ కేంద్రంలో 80 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు తెలిపారు. అలాగే దౌల్తాబాద్-79 పోలింగ్ కేంద్రంలో 27 మంది ఉపాధ్యాయులు, మద్దూర్-46 పోలింగ్ కేంద్రంలో 44 మంది ఉపాధ్యాయులు, కోస్గీ-45 పోలింగ్ కేంద్రంలో 86 మంది ఉపాధ్యాయులు, బొంరాస్‌పేట్-78 పోలింగ్ కేంద్రంలో 18 మంది ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నట్లు ఎన్నికల పోలింగ్ అధికారులు తెలిపారు. కాగా కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రానికి సంభందించి పోలింగ్ అధికారి, అసిస్టెంట్ పోలింగ్ అధికారితో పాటు 3గురు పోలింగ్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు ఎన్నికల అధికారి తెలిపారు. అలాగే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఏఎస్సైతో పాటు 5 మంది పోలీసు సిబ్బందిని నియమించారు. ఇదిలావుండగా ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ సందర్బంగా సీఐ శంకర్ సర్కిల్ పరిధిలోని కొడంగల్, బొంరాస్‌పేట్, దౌల్తాబాద్ మండలాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాలను ఆదివారం పరిశీలించారు.

## ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానం



సాయిబాబా నగర్ కాలనీలో మాట్లాడుతున్న సిఐ రఘువీర్‌రెడ్డి

**కీసర, మార్చి12, ప్రభాతవార్త:** ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని కీసర సిఐ రఘువీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం నాగారం మున్సిపాలిటీ పరిధిలోని 15 వార్డులోని సాయిబాబా కాలనీలో కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్‌రెడ్డి తన సొంత ఖర్చు 1 లక్ష 40 వేల రూపాయలతో ఏర్పాటు చేసిన 15 సీసీ కెమెరాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సిసి కెమెరాల గురించి మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి కాలనీలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి కాలనీలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకుంటే చాలా వరకు దొంగతనాలను నియంత్రించవచ్చన్నారు.. సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన నేరాలు చాలా వరకు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజు, కోఆప్షన్ సంఘం షఫీ, కాలనీ అధ్యక్షులు సోమిరెడ్డి, సెక్రటరీ మోహన్, ఉపేందర్‌రెడ్డి, ప్రవీణ్, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాటం

**షాబాద్, మార్చి 12, ప్రభాతవార్త :** దేశవ్యాప్తంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే వరకు తమ సంఘం నిరంతరం పోరాటం చేస్తూనే ఉంటుందని భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా కార్యవర్గ సభ్యులు సత్యనారాయణరెడ్డి, పెంటయ్యలు తెలిపారు. ఆదివారం భారతీయ కిసాన్ సంఘ్ సంస్థాగత దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఎల్గొండగూడ గ్రామంలో జెండాను ఆవిష్కరించి, బలరామునికి ప్రత్యేక పూజలు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సంఘం సంస్థాగత దినోత్సవం సందర్భంగా పది రోజుల పాటు గ్రామాల్లో జెండాలను ఆవిష్కరించి, గోపూజ, అభ్యుదయ రైతులను గుర్తించి తగు సూచనలు ఇస్తామన్నారు. రైతుల సమస్యలు పరిష్కారానికి సంఘం ఎప్పుడు ముందుండి పోరాడుతుందన్నారు. ఈకార్యక్రమంలో సంఘం సభ్యులు వీరేశం, నర్సింహ్మారెడ్డి, బాల్‌రెడ్డి, రైతులు వెంకట్‌రెడ్డి, మల్లారెడ్డి, వెంకటయ్య, నర్సింలు, భీమయ్య, బాలయ్య, నర్సింహ్మారెడ్డి, మల్లేష్, రుక్మద్దిన్, గంగాధర్‌రెడ్డి, సత్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

## మల్లి వెంకటేష్‌కు జాతీయ అవార్డు

**షాబాద్, మార్చి 12, ప్రభాతవార్త :** మలిదశ ఉద్యమకారుడు, అంబేద్కర్, పూలే ఆశయాలకు అణుగుణంగా ముందుకు సాగుతున్న నాగర్‌కుంట గ్రామానికి చెందిన మల్లి వెంకటేష్‌కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జాతీయ అవార్డు దక్కింది. ఆదివారం తిరుపతిలో బహుజన సాహితి అకాడమీ జాతీయ అధ్యక్షులు నల్ల రాధావృష్ణ చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. వెంకటేష్‌ను పలువురు అభినందించారు.

## రెండు కుటుంబాలను ఆదుకున్న జెడ్పీటీసీ

**శివ్వంపట, మార్చి12 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలం బోజ్యా గ్రామ పంచాయితీ పరిధిలోని రెండు బాధిత కుటుంబాలను జెడ్పీటీసీ సభ్యులు పబ్బా మహేష్‌గుప్త పరామర్శించి ఆర్థికంగా ఆదుకొని భరోసా కల్పించారు. బోజ్య తండాకు చెందిన బానోత్ జగన్ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకున్న మహేష్‌గుప్త వారి ఇంటికి వెళ్లి బాధితునికి చికిత్స నిమిత్తం 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. అదేవిధంగా అదే తండాకు చెందిన బానోత్ శ్రీనివాస్‌కు ఆక్సిడెంట్ ప్రమాదంలో తీవ్ర గాయాలైనందున అతని కూడా 5 వేల రూపాలయ ఆర్థిక సహాయ అందజేశారు. ఏ గ్రామంలోనైనా ఆపదలో ఉన్న వారిని తప్పకుండా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. అందుబాటులో ఉంటూ సమస్యలు ఉన్నట్లు తన దృష్టికి రాగానే ఎళ్లవేలలా ఆదుకుంటానని భరోసా కల్పించారు.

## కొనసాగుతున్న ప్రగతి నివేదన యాత్ర

**మక్కపల్లి స్వరూపా శ్రీనివాస్**

**యాచారం, మార్చి 12 ప్రభాతవార్త**

ఈ ఏడాది జనవరి 22న మండలంలోని నంది వనపర్తి గ్రామంలోని నందీశ్వర ఆలయం నుండి మంచిరెడ్డి ప్రశాంత్‌రెడ్డి చేపట్టిన ప్రగతి నివేదన యాత్ర ఆదివారంతో 50 రోజులు పూర్తి చేసుకుందని నక్కర్త మేడిపల్లి కోఆపరేటివ్ సొసైటీ డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా గత 50 రోజులుగా 85 గ్రామాల్లో 634 కిలోమీటర్లు పాదయాత్ర కొనసాగిందన్నారు. యాత్రలో భాగంగా ప్రతి గడప గడపకు ప్రతి గుండె గుండెకు అనే నినాదంతో పాయాత్ర మొదలై దిగ్విజయంగా 50 రోజులు పూర్తి చేసుకోవడం పట్ల ఆమె హర్షం వ్యక్తం చేశారు. మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి పాదయాత్రలో బడుగు బలహీన వర్గాల ప్రజల దీవెనలతో కష్టసుఖాలు తెలుసుకుని తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ పాదయాత్ర చేపడుతున్నారన్నారు.

## పోలింగ్‌ను విజయవంతం చేయాలి: మహేష్ యాదవ్

**యాచారం, మార్చి 12 ప్రభాతవార్త**

ఈ నెల 13న జరగనున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలని పిఆర్‌టియు టీఎస్ మండల అధ్యక్షుడు మర్పెల్లి మహేష్ యాదవ్ అన్నారు. ఉపాధ్యాయుల సమస్యలపై సంపూర్ణ అవగాహన ఉన్న పిఆర్‌టియు టీఎస్ అభ్యర్థి గుర్రం చెన్నకేశవరెడ్డికి తమ మొదటి ప్రాధాన్యత ఓటుతో శాసనమండలికి పంపించాలని అభ్యర్థించారు. గుర్రం చెన్నకేశవరెడ్డికి పిఆర్‌టియుతో 33 ఉపాధ్యాయ సంఘాల మద్దతు ఉందన్నారు.

## మండల ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ ఎన్నిక

**యాచారం, మార్చి 12 ప్రభాతవార్త**

మండల ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ ఎన్నికలు ఆదివారం మండల పరిధిలోని మాల్‌లో గల ఊరె యాదయ్య గార్డెన్స్‌లో నిర్వహించారు. ఎన్నికల నిర్వాహకులుగా ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఊరు లక్ష్మణ్‌గుప్తా, జిల్లా కోశాధికారి బిళ్లగంటి కిరణ్ ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా వీరబొమ్మల శ్రీనివాస్‌గుప్తాను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు పొద్దుటూరి రవీందర్ గుప్తా, వీరబొమ్మల రాజు, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు నాళ్ల మురళీకృష్ణ గుప్తా, జిల్లా ఉపాధ్యక్షులుగా ఆలంపల్లి నారాయణగుప్తా, సంయుక్త కార్యదర్శిగా ఆలంపల్లి యాదగిరి గుప్తా, మండల యూత్ అధ్యక్షులుగా కాసం సురేష్ గుప్తా, తడకమళ్ల లక్ష్మణ్ గుప్తా, మండల ఆర్యవైశ్య సంఘం మహిళలు, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**యాచారం, మార్చి 12 ప్రభాతవార్త**

రంగారెడ్డి - హైద్రాబాద్ - మహబూబ్‌నగర్ జిల్లాల ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా ఉపాధ్యాయులంతా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సల్వాల నర్సింహ, పి, అంజయ్యలు పేర్కొనా న్నరు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రంలో 87 ఓట్లు ఉన్నట్లు తెలిపారు. ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉపాధ్యాయులు తమ ఓటు హక్కును స్వచ్ఛంధంగా వినియోగించుకోవాలని సంఘం తరపున వారు కోరారు. ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ మండల ఉపాధ్యక్షుడు ధనరాజ్, జిల్లా వివోటిటి కన్వీనర్ మండల వెంకటేష్, కోశాధికారి జంగయ్య, జిల్లా కౌన్సిలర్ మోతీలాల్, మల్లెల శ్రీనివాస్‌నాయక్, ఆంజనేయులు, మోహన్, జగదీష్, రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా సంగారెడ్డి శ్రీసరస్వతి శిశుమందిర్ గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు

**సంగారెడ్డి మున్సిపాలిటి మార్చి 12, ప్రభాతవార్త:** సంగారెడ్డి మండలం కులబ్‌గూర్ గ్రామం పరిధిలోని శ్రీసరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల గోల్డెన్ జూబ్లీ ఉత్సవాలు శనివారం ఘనంగా జరిగాయి. పాఠశాల ఆవరణలో జరిగిన కార్యాక్రమానికి ముఖ్యఅతిథులుగా డిసిసిబి ఉమ్మడిజిల్లా ఉపాధ్యా క్షులు పట్నం మాణిక్యం, బిజెపి నియోజకవర్గం ఇంచార్జి రాజేశ్వర్‌రావు దేశ్‌పాండె హాజర య్యారు. ఈసందర్భంగా పట్నం మాణిక్యం మాట్లాడుతూ ఎంతో మందిని ఐఎఎస్. ఐపిఎస్‌లను అందించిన ఘనత శ్రీసరస్వతి శిశు మందిర్‌కు ఉందని అన్నారు. పాఠశాల అబివృద్దికి తనవంతు సహకారం ఎల్లప్పుడు ఉంటుందని ఆయన అన్నారు. పాఠశాల ప్రదానోపాధ్యాయులు, నరసింహ్మగౌడ్, శివరాములు, దాసుగారి కిష్టయ్య, అంజనే యులు, రాజయ్య, పి.సురేందర్ పాల్గొన్నారు.